ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 297 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 5 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# కొత్త బడ్జెట్‌లో పేదలకు లక్షలాది ఇళ్లు

**మిర్యాలగూడ ప్రజాపాలన-ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి**


**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**హాజరైన మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

గత ప్రభుత్వంలో భార్యాభర్తలు ఫోన్‌లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్నారని, అలా చేయడం దుర్మార్గమని, చివరికి జడ్జిలు, ప్రతిపక్ష నేతలు, సినీతారలను కూడా వదల్లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అని ఎదురు దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ మీ జాతికి పిత కావచ్చన్న ఆయన మీ జాతితో ప్రజలకు ఏం పని? అని విమర్శించారు. హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, కృష్ణారావు వంటి నేతలు మీ జాతి కావచ్చని నిప్పులు చెరిగారు. ఘోర నేరాలు చేస్తే పోలీసులు ముసుగు తొడిగి పట్టుకుని వస్తారని, హరీశ్‌రావు, కేటీఆర్‌లను అలాగే పట్టుకుని రావాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిందన్న రేవంత్ రెడ్డి 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదని, ఎవరూ తమ విజయాన్ని ..మిగతా 2లో



## నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే :

**ఎమ్మెల్యే సంజయ్‌పై దాఖలైన అనర్హత పిటిషన్ కొట్టివేత**

**ఆధారాలు చూపలేకపోయారన్న స్పీకర్**

**ఎమ్మెల్యే సంజయ్‌పై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన స్పీకర్**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన పిటిషన్ కొట్టివేసిన సభాపతి**

**ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారినట్లు ఆధారాలు చూపలేకపోయారన్న స్పీకర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్‌కు ఊరట లభించింది. ఆయనపై దాఖలైన అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కొట్టేశారు. సంజయ్‌పై అనర్హత కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. దానిని కొట్టేస్తూ స్పీకర్ ఇవాళ తీర్పును వెలువరించారు. పార్టీ మారారనడానికి సరైన ఆధారాలు లేవని సభాపతి పేర్కొన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణకు సంబంధించి ఈ నెల 6లోపు పురోగతిని సుప్రీంకోర్టుకు స్పీకర్ నివేదించాల్సి ఉంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలపై విచారణ జరపాలని సుప్రీంకోర్టు స్పీకర్‌ను ఆదేశించిందిన విషయం తెలిసిందే.

అందులో భాగంగా ఇప్పటికే 8మంది ఎమ్మెల్యేలకు సంబంధించి విచారణను స్పీకర్ పూర్తి చేశారు. ఇందులో సంజయ్ మినహా మిగతా ఏడుగురి పిటిషన్లను కొట్టేశారు. సంజయ్ పిటిషన్‌పై తీర్పును ఇవాళ ప్రకటించారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్ల విచారణను ఫిబ్రవరి 19వ తేదీకి వాయిదా వేశారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ తీర్పుపై జగిత్యాల ..మిగతా 2లో

## తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని..

**పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో**

**టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణ లో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు‘ అని ఆయన ఎద్దేవా ..మిగతా 2లో

# మణిపూర్ సీఎంగా ఖేమ్‌చంద్ సింగ్



### మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ముగిసింది. ఈ మేరకు రాష్ట్రపతి పాలన ఎత్తివేస్తూ కేంద్ర హోం శాఖ గెజిట్ విడుదల చేసింది. ఆర్టికల్ 356 (2) ప్రకారం రాష్ట్రపతి తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. మణిపూర్ నూతన సీఎంగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. మరోవైపు మణిపూర్ నూతన ముఖ్యమంత్రిగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ సాయంత్రం 6గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. మణిపూర్ ఎన్‌డీఏ శాసనసభాపక్ష నేతగా ఆయన ఎన్నికయ్యారు. దిల్లీలోని మణిపూర్ భవన్‌లో మంగళవారం రాష్ట్ర ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాల భేటీ జరిగింది. దీజీపీ, చీపీ, చీఫీ ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు స్వతంత్ర మీఆాలు హాజరయ్యారు. వారంతా ఖేమ్‌చంద్‌ను తమ నేతగా ఎన్నుకున్నారు. అంతకుముందు మంగళవారం మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యేలు దిల్లీలోని తమ పార్టీ ప్రధాన కార్యాలయంలో సమావేశమై ఖేమ్‌చంద్‌ను ..మిగతా 2లో

## హిందూ దేవాలయాలపై దాడులను సహించం

**బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్**

**బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలంగాణ పర్యటన**

**మహబూబ్‌నగర్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళానికి హాజరు**

**హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారని ఆగ్రహం**



**మహబూబ్ నగర్ ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ సర్కారు నోరు మెదపట్లేదని, హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడైన తర్వాత మొదటి సారి తెలంగాణలో పర్యటించారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్ లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళానికి హాజరయ్యారు. తెలంగాణ అమరవీరులకు ..మిగతా 2లో



## స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

**కళ్లముందు కనిపిస్తున్నా సాక్ష్యాలు లేవంటే ఎలా**

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్‌చిట్‌పై కెటిఆర్ ఆగ్రహం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కి కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా ఆధారాలు లేవని ..మిగతా 2లో




## క్యాన్సర్ మరణశాసనం కాదు

శరీరం చెప్పే మాట వినాలి: మెగాస్టార్ చిరంజీవి 2లో..

# కొత్త బడ్జెట్‌లో పేదలకు లక్షలాది ఇళ్లు

మొదటి పేజీ తరువాయి...

అడ్డుకోలేరని చెప్పారు. అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్లపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదన్న ఆయన రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందు వరుసలో ఉందన్నారు. అందరికీ సంక్షేమ పథకాలు : రైతుభరోసా కింద రూ.6 వేల చొప్పున రూ.9 వేల కోట్లు ఇచ్చా రేవంత్ మున్సిపల్ ఎన్నికలు ముగిశాక ఈ దఫా నిధులు జమచేస్తామని వెల్లడించారు. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశామని, సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదన్నారు. బీఆర్ఎస్ శ్రేణులకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం, సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్న ఆయన నియోజకవర్గానికి 4.5 లక్షల ఇళ్లను పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో పెట్టబోయే కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తామన్నారు. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని ప్రాజెక్టును పక్కనపెట్టారని, ఇక్కడి ప్రజలు విషపు నీళ్లు తాగడానికి బీఆర్ఎస్ కారణం కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో పూర్తిచేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టామని ఈ క్రమంలో జరిగిన ప్రమాదంలో 8 మంది చనిపోయారని గుర్తుచేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారన్నా ఆయన నల్గొండపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు ఉందా? అని విమర్శలు గుప్పించారు. ఆడబిడ్డలకు రూ.27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. అన్నీ మీ కుటుంబమే తీసుకుంది : మీకు నోటీసులు ఇస్తే అందరికీ ఇచ్చినట్లయితే ఎర్రవల్లి, జన్వాడ ఫాంహౌస్‌లు మా ప్రజలకు ఇస్తారా? అని రేవంత్ ప్రశ్నించారు. మొయినాబాద్‌లోని హరీశ్‌రావు ఫాంహౌస్‌లో అందరినీ రానిస్తారా?, రూ.వేల కోట్లు కొల్లగొట్టిన దాంట్లో నిరుద్యోగులకు ఏమైనా ఇస్తారా? అని పెదవి విరిచారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభలు, మంత్రి పదవులు



అన్నీ మీ కుటుంబమే తీసుకుందని బీఆర్ఎస్‌ను నిలదీశారు. తెలంగాణ సమాజానికి ఏమైనా ఇచ్చారా?, చివరికి తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసుకున్న శ్రీకాంతాచారి తల్లికి కూడా ఏమీ ఇవ్వలేదని మండిపడ్డారు. "7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు, మన విజయాన్ని అడ్డుకోలేరు. అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలి. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్లపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తున్నాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతు భరోసా కింద రూ.6 వేల చొప్పున రూ.9 వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతుభరోసా నిధులు జమచేస్తాం" -రేవంత్ రెడ్డి, సీఎంకాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండండి : తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన జయశంకర్ జాతిపిత అవుతారని, రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ తెలంగాణ తల్లి అవుతారని సీఎం అన్నారు. దోపిడీలు, దుర్మార్గాలు చేసిన వారు తెలంగాణ జాతిపిత ఎలా అవుతారు? అని ప్రశ్నించారు. చేసిన తప్పులకు తలవంచుకుని ముక్కు నేలకు రాయాల్సింది పోయి తెలంగాణ సమాజాన్ని క్షమాపణ కోరకుండా సిగ్గులేని వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో జానారెడ్డి కుమారుడికి కాకుండా భాస్కర్‌రావుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే మిర్యాలగూడ ప్రజల ఆత్మగౌరవాన్ని ఎర్రవల్లి ఫాంహౌస్‌లో తాకట్టు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు వాపసు తీసుకోవాలని భాస్కర్‌రావు బెదిరిస్తున్నారన్న సీఎం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని చెప్పారు.

భాస్కర్‌రావును నమ్మి ఎమ్మెల్యేను చేస్తే నాగార్జునసాగర్ ఉపఎన్నికలో జానారెడ్డి ఓటమికి పనిచేశారని రేవంత్ విమర్శించారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలిచి తీరాలని నాయకులకు సూచించారు. రూ.వేల కోట్లు తీసుకువచ్చి మున్సిపాలిటీలు అభివృద్ధి చేస్తామని, ఎన్నికల తర్వాత సాగర్, నందికొండలోని ఇళ్ల పట్టాల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# హిందూ దేవాలయాలపై దాడులను సహించం

మొదటి పేజీ తరువాయి...

శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని, తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వీరులకు నమస్కరిస్తున్నానని తెలిపారు. కొన్ని వర్గాలను సంతృప్తపరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదని విమర్శించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నిస్తోందని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోతపెడుతోందని ఆరోపించారు.

బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందని, రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కమీషన్ల పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి వచ్చిందని, బీజేపీకి అధికారం అప్పగించి అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు.

పురపోరులో బీజేపీకి భారీ విజయం అందించాలి : తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోందని, తెలంగాణలో రైల్వేకు రూ.5400 కోట్లకు పైగా కేటాయించిందని అన్నారు. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోందని, ప్రపంచవ్యాప్తంగా ప్రధాని మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోందని తెలిపారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు గెలుపు లక్ష్యంగా పని చేయాలని నితిన్




నబీన్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి భారీ విజయం అందించాలని కార్యకర్తలకు, ఓటర్లను ఆయన కోరారు.

"రాష్ట్రంలో కమీషన్ల పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి. తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. తెలంగాణలో రైల్వేకు రూ.5400 కోట్లకు పైగా కేటాయించింది. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించింది. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోంది. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి పాల్పడుతోంది. భారత్‌పై విధించిన టారిఫ్‌లను అమెరికా తగ్గించింది. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు గెలుపు లక్ష్యంగా పని చేయాలి. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి భారీ విజయం అందించాలి."- నితిన్ నబీన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు

బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి : ఫోన్ ట్యాపింగ్ కేసు డెయిలీ సీరియల్‌లా మారిందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ నేతృత్వంలో బీజేపీ జెండా ఎగరాలని, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పాలమూరు జిల్లాలో రైల్వే ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని, రూ.50 వేల కోట్లు రైల్వే ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

కమల దళపతికి ఘనస్వాగతం : శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న నితిన్ నబీన్‌కు స్వాగతం పలికిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీలు లక్ష్మణ్, ఈటల, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, ఏవియన్ రెడ్డి ఘనస్వాగతం పలికారు.

# కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా సీఎం రేవంత్ రెడ్డి బినామీ

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ స్కాములను ఒక్కొక్కటిగా బయటపెడుతున్నామని, మూసీ నది పేరిట లక్షల కోట్ల దోపిడీని బీఆర్ఎస్ అడ్డుకుందని అన్నారు. లగచర్లలో అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవాలని చూస్తే బీఆర్ఎస్ అడ్డుకుందని, హిల్ట్ పాలసీలో లక్షల కోట్ల కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిందని చెప్పారు. అలాగే, సింగరేణి అవినీతినీ తమ పార్టీ బయటపెట్టిందని కేటీఆర్ వెల్లడించారు. కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి బినామీ కంపెనీగా కేటీఆర్ అభివర్ణించారు. జనవరి 23న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కేఎల్ఎస్ఆర్‌పై సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చిందని, దివాళా తీసిన కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తున్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించిందని ఆయన చెప్పారు. కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రాకు రూ.6 వేల కోట్ల టెండర్లు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి బినామీ చీఫ్ మినిస్టర్ అని, ఆయన్ను వెనుక నుంచి వేరే వాళ్లు నడిపిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కేఎల్ఎస్ఆర్‌కు అప్పగించారని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డిపై గతంలో రైడ్స్ జరిగితే అందులో కేఎల్ఎస్ఆర్ కంపెనీ రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ అని ఐటీ శాఖ అనుమానం వ్యక్తం చేసిందన్నారు. కేఎల్ఎస్ఆర్ కంపెనీలో రేవంత్ రెడ్డి బినామీ పెట్టుబడులు ఉన్నాయని 2018లోనే ఐటీ చెప్పిందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సీఎం కాగానే కేఎల్ఎస్ఆర్‌కు రెక్కలు వచ్చాయన్నారు కేటీఆర్. మెదక్‌లో ఆర్ అండ్ బి వర్క్స్, షాద్‌నగర్ పరిగి రోడ్, ఇరిగేషన్ వర్క్స్ ఇచ్చారని కేటీఆర్ అన్నారు. 2023 జులై నుంచి కేఎల్ఎస్ఆర్ కంపెనీ దివాళా తీసిందని ఆయన చెప్పారు. బినామీ బాగోతం బయటకు రాకుండా ఉండటం కోసం దావోస్ నుంచి బాగోతం నడిపారని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. కేఎల్ఎస్ఆర్ సంస్థకు ఇచ్చిన కాంట్రాక్టులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



# స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

మొదటి పేజీ తరువాయి...

అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితం అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టేయడంపై కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాసి గోడదూకిన ఎమ్మెల్యేలపై రాజ్యాంగబద్ధంగా చర్య తీసుకోకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నడుచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ఓవైపు జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల వేళ అసలు కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి దుమ్మెత్తిపోస్తున్న తరుణంలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమే. పంచాయతీ ఎన్నికల్లో తగిలిన ఘోరమైన ఎదురుదెబ్బతో కోలుకోని కాంగ్రెస్ పార్టీ బైఎలక్షన్స్ అంటే భయపడుతోందని అర్థమైపోయింది. మున్సిపల్ ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రి వైఫల్యాలు, మోసాలపై పట్టణ ప్రజల్లో పెద్దఎత్తున వెల్లువెత్తుతున్న ఆగ్రహాన్ని చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని తేలిపోయింది. పార్టీ ఫిరాయింపుల సూత్రధారి ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి మౌనం వహిస్తున్న రాహుల్ గాంధీకి ఇకనుంచి రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే నైతిక హక్కు లేదు. పట్టపగలే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినా ఒక్కరిపై కూడా చర్య తీసుకోకుండా సీఎం నడిపిస్తున్న ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రజాక్షేత్రంలోనే గుణపాఠం తప్పదని పేర్కొన్నారు.

# నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే

మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించారు. తాను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనని ఆయన స్పష్టం చేశారు. తన జీతం నుంచి నెలకు రూ.5వేలు ఆ పార్టీకి కట్ అవుతున్నట్లుగా తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్ తెలిపారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ బిల్లులు పెట్టి, విప్ జారీ చేస్తే మద్దతు ఇస్తానని స్పష్టం చేశారు. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వివరించారు.

# మణిపుర్ సీఎంగా ఖేమ్‌చంద్ సింగ్

మొదటి పేజీ తరువాయి...

పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి అనారోగ్య కారణాల వల్ల ఇద్దరు ఎమ్మెల్యేలు హాజరుకాకపోగా, మిగిలిన బీజేపీ శాసన సభ్యులందరూ హాజరయ్యారు. ఆ సమావేశంలో మాజీ సీఎం ఎన్.బీరెన్ సింగ్, అసెంబ్లీ స్పీకర్ సత్యబ్రత సింగ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు ఎ.శారదా దేవి, కేంద్ర పరిశీలకు తరుణ్ చుగ్, సంబిత్ పాత్రా పాల్గొన్నారు.

# క్యాన్సర్ మరణశాసనం కాదు

**శరీరం చెప్పే మాట వినాలి: మెగాస్టార్ చిరంజీవి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

"క్యాన్సర్ వ్యాధి అనేది దేవుడు ఇచ్చిన శాపం కాదు. అది మన జీవన విధానంలో మనతోనే మొదలవుతుందన్నారు" పద్మవిభూషన్, మెగాస్టార్ చిరంజీవి. బుధవారం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్‌పై అందరిలోనూ అవగాహన రావాలన్నారు.

ముందస్తు జాగ్రత్త అవసరం : క్యాన్సర్ అనగానే జీవితం ముగిసినట్లే అంతా అనుకుంటున్నారని, కానీ ఇక్కడ ఇంత మంది క్యాన్సర్ వ్యాధిని జయించిన వారిని చూస్తుంటే డాక్టర్లు ఎంతో కష్టపడుతున్నారో అర్థమవుతుందని చిరంజీవి అన్నారు. క్యాన్సర్ అనేది మనకు మరణశాసనం కాదు ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్‌ని కూడా జయించి సాధారణ జీవితాన్ని అస్వాదించవచ్చన్నారు. ఇక్కడ ఎంతో మంది చిన్నారులను కూడా చూస్తున్నామని వారి కూడా క్యాన్సర్ బారిన పడ్డారంటే ఎంతో బాధగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ కూడా ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని, ఆయా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులు సంప్రదించాలని చిరంజీవి సూచించారు.

వయసుతో సంబంధం లేకుండా వ్యాధి : అనంతరం కార్యక్రమ నిర్వాహకులు సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డా. మధు దేవరశెట్టి మాట్లాడుతూ గతంలో 40, 50 సంవత్సరాల పైబడిన వారికే క్యాన్సర్ వ్యాధి వచ్చేది. కానీ ఇప్పుడు వయసు సంబంధం లేకుండా చిన్న వయసుల వారు అంటే 5, 10 ఏళ్ల పిల్లలు కూడా క్యాన్సర్ బారిన పడుతున్నారు. దీనికి కారణం జన్యుపరమైన లోపాలు, వంశపారంపర్యం, రేడియేషన్, రసాయన పదార్థాలు, ఎరువులు వాడకం, మద్యం, ధూమపానం, ఒత్తిడికి గురై డయాబెటిస్ ఇలా చాలా రకాల కారణాలు ఉన్నాయి.

"ప్రజల్లో అవగాహన తక్కువ ఉండడంతో క్యాన్సర్ చివరి దశల్లో డాక్టర్ల దగ్గరకి వస్తున్నారు. అవగాహన అనేది చాలా కీలకం, ప్రతి ఒక్కరూ క్యాన్సర్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం కిమ్స్ హాస్పిటల్స్‌లో క్యాన్సర్ ఫైట్ సపోర్ట్ గ్రూప్‌ని ఏర్పాటు చేశాం. క్యాన్సర్ చికిత్స పొందిన అనంతరం సాధారణ జీవితం గడుపుతున్న రోగులు, ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధేనని, చికిత్స పట్ల భయం అవసరం లేదన్న సందేశాన్ని సమాజానికి చాటి చెప్పాలన్నదే మా ఉద్దేశ్యం" - డా.మధు దేవరశెట్టి, ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్

క్యాన్సర్‌ను జయించిన వారి అనుభవాలు : క్యాన్సర్ చికిత్స కోసం అనేక రకాలైన అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. చికిత్స చేయించుకున్న తర్వాత కూడా ఎక్కువకాలం బ్రతికే అవకాశం ఉందన్నారు. సమాజంలోకి ఈ విషయం వెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందని నిర్వాహకులు వ్యాఖ్యానించారు. క్యాన్సర్‌ను జయించిన వారు తమ అనుభవాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డా. సంబిత్ సాహు, మెడికల్ ఆంకాలజిస్ట్ డా. నరేందర్ కుమార్ తోట, క్యాన్సర్ చికిత్స పొందిన, పొందుతున్న వారు పాల్గొన్నారు.

# మా బోర్డును చింపేశారు

## మహిళా మండలి భవనంలో మహిళలకు ఓ గది కేటాయించాల్సిందే :

**బుద్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం):**

రాజేంద్రనగర్ మహిళా మండలి భవనంలోని కొంత బాగాన్ని తమకు కేటాయించి తీరాల్సిందేనని శ్రీ వెంకటేశ్వర మహిళా మండలి అధ్యక్షురాలు దుంబాల ఝాన్సీరెడ్డి, మాజీ అధ్యక్షురాలు ఎం యాదమ్మ యాదవ్ లు తెలిపారు. మహిళా మండలి భవనాన్ని రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కేటాయించడాన్ని వ్యతిరేకించిన మాకు ఆ భవనంలోని ఓ గది తో పాటు వరండాను కేటాయిస్తామని డిప్యూటీ కమిషనర్ తెలిపారన్నారు. తమకు కేటాయించిన స్థలంలో రేకులు పెట్టుకుంటే వాటిని తొలగించారని వాపోయారు. మహిళా మండలి బోర్డును కూడా చింపి వేశారన్నారు. బుధవారం మహిళా మండలి నాయకురాళ్లు పి.ఉమా మహేశ్వరి, లక్ష్మీనర్స, పచ్చ అనిత, ఆండాలు, రజియా, స్వరూప, మంజుల, రమ, జొన్నాడ యాదమ్మలు మాట్లాడుతూ, ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి



ఇవ్వడానికి మా మహిళా మండలి భవనమే దొరికిందా అని ప్రశ్నించారు. మహిళలకు పెద్ద పీట వేస్తామని ప్రభుత్వం చెబుతుం టే రాజేంద్రనగర్ లో పాలన అందుకు విరుద్ధంగా సాగుతుందన్నారు. భవనాన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఇవ్వడాన్ని తాము ఒప్పుకున్నామని, అందుకు తమకు ఓ గది తో పాటు వరండాను ఇసా బిమని చెప్పిన అధికారులు తాము ఏర్పాటు చేసుకున్న రేకులను ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఈ విషయమై అధికారులు తమకు క్లారిటీ ఇవ్వాలన్నారు. లేకుంటే తమ ఆందోళన ను తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.




**సబ్ రిజిస్ట్రార్ తో మాట్లాడి ఓ గది ని మహిళల కోసం కేటాయించాలని సూచించాను: బి సురేందర్ రెడ్డి , డిప్యూటీ కమిషనర్, రాజేంద్రనగర్.**

రాజేంద్రనగర్ లో గల వార్డు కార్యాలయం(పురాతన మహిళ మండలి భవనం) ను రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కేటాయిస్తు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి తెలిపారు. అందుకు మహిళలు నిరసన వ్యక్తం చేయడంతో మహిళా భవనంకు ఒక గది. వరండాను వాడుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఆ తర్వాత ఏమైందో తనకు తెలియదన్నారు.



వెంకటేశ్వర కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## బస్తీలలో ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ పర్యటన

**బుద్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

కాటేదాన్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్, వెంకటేశ్వర కాలనీ నేతాజీనగర్ బస్తీలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ బుధవారం పర్యటించారు. బస్తీలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ పాదయాత్ర చేసినట్లు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. ప్రజలతో కలసి నేరుగా వారి సమస్యలు తెలుసుకోవడానికి ఈ పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. బస్తీలలో మురుగునీరు నిల్వ ఉండకుండ డ్రైనేజీ పైపు లైన్ లకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. వేసవి కాలంలో వెంకటేశ్వర కాలనీ, నేతాజీనగర్ వాసులకు నీటి సమస్యలు లేకుండ చూడాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచనలు చేశారు. పాడైన అంతర్గత రోడ్లను బాగు చేయడానికి, అవసరమైన చోట్ల కొత్త రోడ్లను ఏర్పాటు చేయడానికి అంచనాలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వెం టనే నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ప్రజల ముంగిట పాలన అందించడమే తమ ధ్యేయం అన్నారు. ప్రజలకు మౌళిక వసతులను కల్పించడంలో ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు. ఎమ్మెల్యే వెంట వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.




వ్యవసాయ వర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు

## వ్యవసాయ వర్శిటీ నాన్ టీచింగ్, టీచింగ్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా డాక్టర్ మాధవి లత

**బుద్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం):**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్, టీచింగ్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షురాలు గా డాక్టర్ మాధవి లత నియమితులైనారు. బుధవారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల లో సమావేశమైన బీసీ ఉద్యోగులు, అధ్యాపకులు నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మహేశ్ లు నియమితులైనారు. వీరి ఆధ్వర్యంలో బీసీ అధ్యాపకులు, ఉద్యోగుల సమస్యల సాధన కోసం పోరాటం చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.




బిజెపి జాతీయ అధ్యక్షులుజాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ స్వాగతం పలకటానికి ద్విచక్ర వాహన ర్యాలీతో వెళుతున్న పార్టీ నాయకులు

## బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌కు స్వాగతం పలకటానికి వెళ్ళిన రాజేంద్రనగర్ సర్కిల్ బిజెపి నాయకులు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4(ప్రభాత ఉదయం)**

బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ కు రాజేంద్రనగర్ సర్కిల్ బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. బుధవారం రాజీవ్‌భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వాహన ర్యాలీ నిర్వహించారు. శివరాంపల్లి పిల్లర్ నంబర్ 294 నుంచి సుమారు 50 బైక్‌లతో ప్రారంభమైన స్వాగత ర్యాలీ క్రమశిక్షణతో సాగి, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ బుధవారం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, శంషాబాద్‌కు విచ్చేయగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ ముదిరాజ్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులుకోరని సదానంద్ , పార్టీ నాయకులు హరి కిషన్ జి, సోల్కర్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనితారెడ్డి, ఎస్.విఠల్, రాహుల్ రెడ్డి,నాగమణి,అశోక్ రెడ్డి,బాలకృష్ణ,రాజశేఖర్ రెడ్డి ,రవీంద్ర,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్,సందీప్ రెడ్డి,సురేందర్,తిరుమలేష్, శత్రజ్ఞ,రజినీకాంత్,సరిత రెడ్డి,రవి ,స్వప్న రెడ్డి ,యాదయ్య,ప్రకాష్ రెడ్డి ,జంగయ్య, గోపాల్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి,పరశురాం, గణేష్ ,అభిలాష్,అంజి యాదవ్,లడ్డూ,భాషా,అజయ్, నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న నాయకులు, నాయకురాళ్లు



సీఎం కప్ క్రీడల నిర్వహణ గురించి చర్చిస్తున్న అధికారులు

## ఈ నెల 7 నుంచి శివరాంపల్లిలో సీఎం కప్ క్రీడా పోటీలు

**బుద్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

ఈ నెల 7వ తేదీన శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీఎం కప్ క్రీడా పోటీలు, క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం ఉంటుందని రాజేంద్రనగర్ జోన్ సీఎం కప్ ఇంచార్జి కె గాంగ్య నాయక్ తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణ గురించి బుధవారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్, గండిపేట్, శంషాబాద్ మండలాలకు చెందిన క్రీడా కారులు, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చన్నారు. పోటీలలో పాల్గొనాలనుకున్న వారు ఆన్ లైన్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రీడా పోటీలలో పాల్గొనడానికి వచ్చే సమయంలో క్రీడాకారులు ఆధార్ కార్డు తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి క్రీడా పోటీలు ప్రారంభమవుతాయన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథెలెటిక్స్, చెస్, క్యారమ్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల నిర్వాహణ గురించి బుధవారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం లో జరిగిన సన్నాహాక సమావేశంలో తహసీల్దార్ బి రాములు, ఎంఈఓ శంకర్ రాథోడ్, శివరాపంల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్, జ్యోత్స్న, పుష్పలత, సుధాకర్ రెడ్డి రంగారెడ్డి, బాలస్వామిరెడ్డి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ టికెట్ సుధాకర్ గౌడ్, మాధవరెడ్డిలకు ఇవ్వాలని తీర్మానం

**ఎమ్మెల్యే ఆశీర్వాదంతో అభ్యర్థులను గెలిపించుకొని తీరుతాం**

**ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన నాలుగు బస్తీల పెద్దలు**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి4(ప్రభాత ఉదయం)**

గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో మైలార్ దేవ్ పల్లి, కాటేదాన్ డివిజనులకు సంబంధించిన కార్పొరేటర్ టికెట్ ను బీసీ నేత, సీనియర్ నాయకుడు సుధాకర్ గౌడ్ కేటాయించి తమ బస్తీ నేతలకు ఈసారి ఒక్క అవకాశం కల్పించాలని పలువురు నేతలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని నేతాజీ నగర్ లో బుద్వేల్ రైల్వే స్టేషన్, వెంకటేశ్వర కాలనీ, శ్రీరామ్ నగర్, నేతాజీ నగర్ కు చెందిన నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సీనియర్ నేత సుధాకర్ గౌడ్ కానీ మాధవరెడ్డిలకు టికెట్ కేటాయించేలా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని ముక్తకంఠంతో సుమారు 150 మంది బస్తి పెద్దలు తీర్మాణించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తమ కాలనీల అభివృద్ధి కోసం ఈసారి కార్పొరేటర్ టికెట్ ను బీసీ రిజర్వేషన్ ప్రకారం సుధాకర్ గౌడ్, జనరల్ రిజర్వేషన్ ప్రకారం మాధవ రెడ్డి లకు కేటాయించాలని తీర్మానం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 25 ఏళ్లుగా ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ ఆయన నాయకత్వంలో పని చేస్తున్నా నాయకులు సుధాకర్ గౌడ్, మాధవరెడ్డిలకు ఈ సారి తప్పకుండా టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు. ఏ ఎన్నికలు వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మా కాలనీలు అండగా నిలుస్తున్నాయని ఈసారి ఎమ్మెల్యే ఆశీర్వదించి తమ బస్తి వారికే టికెట్ కేటాయించేలా కృషి చేయాలని కోరారు. సుధాకర్ గౌడ్, మాధవరెడ్డి లకు ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకొని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ గౌడ్, మాధవరెడ్డి, సుధారర్ గౌడ్, కుమార్ యాదవ్, దత్తు, కరుణాకర్ గౌడ్, డా.కృష్ణ డా. మురళిజైపాల్, గణేష్ గౌడ్, నారాయణ, శివ, స్వామి గౌడ్, తిరుమల వెంకటేష్ గౌడ్, సురేష్ సాగర్, వెంకటేష్, శేఖర్, చిరంజీవి, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్, గోపి, ఎల్లప్ప, యాదిరెడ్డి, బిమేష్ రెడ్డి, మన్నెంరెడ్డి, మల్లేష్, అంజయ్య. శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో ఏ మాధవరెడ్డి, పి సుధాకర్ గౌడ్




## హైదర్ గూడలో క్యాన్సర్‌పై నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్న నాయకులు, డాక్టర్లు

**అహారపు అలవాట్లు మార్చుకుందాం.. క్యాన్సర్ కు దూరంగా ఉందాం**

**బుద్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ లో ర్యాలీ నిర్వహించారు. ప్రజలలో క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించి దానికి దూరం గా ఉండటం ఎలా అని తెలియజేయడానికి ఈ అవగాహన ర్యాలీ నిర్వహించారు. డక్కన్ ఐ విజన్ కేర్, జర్మన్ టెన్ ఆసుపత్రి ప్రతినిధులు పాల్గొని ప్రజలు అహార అలవాట్లు, త్రాగే నీరు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులలో వేడి వస్తువులను పెట్టరాదని, టీ, కాఫీ లు ప్లాస్టిక్ కప్ లలో తాగవద్దని సూచించారు. ర్యాలీలో వివిధ పార్టీల నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి , చెట్టిగారి నరేందర్ రావు , వనం శ్రీరాంరెడ్డి, అజయ్ కుమార్ , రాంబాబు, రాజేశ్, హరిష్, సదా, మహేందర్లతో పాటు డాక్టర్ శివారెడ్డి, సామాజిక కార్యకర్త మ్యాడం మదుసూదన్ లు పాల్గొన్నారు.

## జయశంకర్ వ్యవసాయ వర్శిటీ పేరుతో నకిలీ సర్టిఫికేట్ గుర్తింపు

**వ్యవసాయ శాఖకి సమాచారం**

**బుద్వేల్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం):**

బోగస్ డిగ్రీ తో ఉద్యోగాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలి అనే శీర్షికతో పలు పత్రికలలో బుధవారం ప్రచురితమైన కథనానికి స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పేరుతో నకిలీ సర్టిఫికెట్ ను గుర్తించారు. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కు సమాచారం అందజేశారు. ఎం రాధ అనే మహిళ 2005 లో పాలెం వ్యవసాయ పాలిటెక్నిక్ లో చదివినట్లు సర్టిపికెట్ ను సమర్పించి వ్యవసాయ శాఖ లో ఏఈఓ గా ఉద్యోగం చేసు బిబిన్నారని ఆంధ్రజ్యోతి తో ప్రచురితమైంది. ఈ విషయాన్ని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు సుమోటో గా స్వీకరించి విచారణ జరిపారు. 2003-05 మధ్య అటువం టి మహిళ ఎవరు వ్యవసాయ డిప్లొమా కోర్సు చదువలేదని విచారణ లో తేలింది. అయితే ఎం రాధ తం డ్రి రాజన్న అనే మహిళ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల పాలెం లో ఐడీ నెంబరు పీఏపీ/2003-46 తో చదివిన బి దేవరాజ్ అనే వ్యక్తి సర్టిఫికెట్ ను తన పేరు మీద మార్చుకుని వ్యవసాయ శాఖ లో ఏఈఓ గా ఉద్యోగం పొందినట్లు సమాచారం. ఈ అంశంపై వ్యవసాయ శాఖ సంచాలకులకు సమాచారం అందిం చినట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో పనిచేస్తున్న చోట లైన్‌మెన్ మృతి

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

మైలార్దేవుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 11కేవీ లైన్ వద్ద పనుల నిమిత్తం బుధవారం కరెంటు సరఫరా ను ఆపివేసి పనిచేస్తున్న సమయంలో కరెంటు షాక్ తగిలి లైన్ మెన్ ఎ సతీష్ కుమార్(42) అక్కడిక్కడే దుర్మరణం చెం చాడు. ఒకే ప్రాంతం నుంచి రెండు లైన్లు వెళుతుండగా ఒకటి ఆపివేసిన లైన్ మెన్ కు మరో లైన్ షాక్ తగిలింది. పల్లెచెరువు వద్ద జరిగిన ఈ సంఘటనలో సతీష్ కుమార్ మరణించడంతో సహచర ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. సెక్షన్ ఆఫీసు ముందు సతీష్ కుమార్ కుటుంబ సభ్యులతో కలసి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సతీష్ కుమార్ ది ఈసీఐఎల్ భగవాన్ కాలనీ, అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. 2015లో ఆయన విద్యుత్ శాఖ లో చేరాడు. కాటేదాన్ తో పాటు మరి కొన్ని సెక్షన్లలో ఫీజ్ అఫ్ కాల్ (ఎస్ఓసీ) సిబ్బంది లేక పోవడంతోనే తరచ్య ప్రమాదాలు జరుగుతున్నాయని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు.



ఎ సతీష్ కుమార్

# లేబర్ కోడ్స్ రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి


### కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి,కనీస వేతనాలు పెంచాలి

### ఈ నెల12న జరిగే దేశవ్యాప్తంగా జయప్రదం చేయాలి : సిఐటియు జిల్లా నాయకులు నర్సింహారెడ్డి పిలుపు




**పటాన్ చెరు, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం):**

స్వాతంత్రానికి పూర్వమే కార్మిక వర్గాలు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను, చట్టాలను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని,కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, కాంట్రాక్టు వ్యవస్థలను రద్దు చేయాలని, సిఐటియు డిమాండ్ చేసింది. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయాలని,రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ఈ నెల 12న జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బుధవారం ఈఎస్ఐ రామచంద్రాపురం హాస్పిటల్ లో సమ్మె నోటీసు ఇచ్చి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ...కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మారుస్తూ పెట్టుబడిదారులకు అనుగుణంగా లేబర్ కోడ్స్ తేవడం జరిగిందని అన్నారు.లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని,పెట్టుబడిదారులు కార్మికులను మరింత దోపిడీ చేయడం జరుగుతుందని అన్నారు. కార్మిక చట్టాలు ఉన్న అమలు చేయని పెట్టుబడిదారులు ఇప్పుడు ఆ చట్టాలను తొలగించడం వల్ల మరింత దోపిడీ చేసే అవకాశం ఉందని అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెరగకపోవడంతో కార్మికులు,కష్టజీవులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.కార్మికులు తరతరాల నుండి దోపిడికి గురవుతూనే ఉన్నారని ఆవేదన చెందారు. కార్మికులను,కష్టజీవులను కాపాడాల్సిన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పునరాలోచన చేసి కార్మిక చట్టాల్ని పునరుద్ధరణ చేయాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు సురేష్,లోకనాథ్, సంతోష,లక్ష్మి,సోనీ,భాగ్యమ్మ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ నాయకులు

## తమ్మడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

### జనగామ ఎమ్మెల్యే పల్లా సమక్షంలో

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04(ప్రభాత ఉదయం):**

జనగామ జిల్లా లోని బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మేకలరాజు, మట్టి రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి పయ్యావుల రాజు, మధుగాని బిక్షపతి, గ్రామ యూత్ అధ్యక్షుడు మేకల నరేష్, బుధవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే సమక్షంలో తమ పార్టీ పదవులకు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా వారికీ గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, గంగం సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కంసాని సిద్ధారెడ్డి, ముక్క భాస్కర్, కూడుదుల ఆశీర్వాదం, గోలన్ కొండ బాలరాజ్, గోలన్ కొండ రవి, బైరాగోని దామోదర్, రంగు బాలకృష్ణ, ఎలుగుల శ్రీనివాస్, దొమ్మాట సంజీవులు, దొమ్మాట కర్ణాకర్, అబ్బసాని రాము, కంసాని కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం

### జిల్లా, మండల, గ్రామ స్థాయి లో ప్రతిజ్ఞ చేసిన అధికారులు

### సామాజిక న్యాయం, సమానత్వం, సమ్మిళిత అభివృద్దే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04(ప్రభాత ఉదయం):**

అసమానతలకు, వివక్ష లేకుండా సమానత్వం తో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం తెలంగాణ సామజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్.ఎల్. నరసింహారావు అద్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ముందుగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ ను చేపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమానత్వం, సాధికారత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.సమాజంలో వివక్షలు ,అసమానతలు, వర్గాభేదలు లేకుండా చూడాలని, రాజ్యాంగంలోని హక్కులు, బాద్యతలు అందరికి అందాలని ,బలహీన వర్గాలకు సమన అవకాశాలు ఇవ్వాలని , సామజిక న్యాయం అణగారిన వర్గాలకు అందేలా జిల్లా లోని అన్ని శాఖల అధికారులు ఈ అంశం పై అందరికి అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం కలెక్టరేట్ లో పని చేసే హౌస్ కీపింగ్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమర్,బెన్ షాలోమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది హాజరయ్యారు.

# కొట్లాడి తెచ్చుకున్న జిల్లా జనగామ

### జిల్లా రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు

### మోసపూరిత హామీలు ఇచ్చి.. గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం...

### పట్టణ అభివృద్ధి కోసం శాయశక్తుల పని చేస్తా...

### డప్పు చప్పుళ్ల మధ్యన మహిళలు యువకులు గులాబీ శ్రేణులు హోరెత్తిస్తున్న ప్రచారం...

### బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లకు ఓటు వేయాలని కోరిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....

**జనగామ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04 (ప్రభాత ఉదయం):**



26వ వార్డు అభ్యర్థి సెవెల్లి మధు గెలుపు కోసం ఎమ్మెల్యే ప్రచారం

జనగామ మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ 24వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గంగరబోయిన అనిత మల్లేష్, 25 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఉల్లెంగుల నర్సింగ్, 26 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సేవెల్లి మధు, 27 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జైన రమేష్, 29 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముస్త్యాల మౌనిక దయాకర్... ల కు మద్దతుగా జనగామ పట్టణంలోని పురవీధుల గుండా డప్పు చప్పుల మధ్యలో మహిళలు, యువకులు, వృద్ధులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, గులాబీ శ్రేణులు జోరుగా ప్రచారంలో పాల్గొన్నారు. 24,25,26,27,29వ వార్డుల ఎన్నికల ప్రచారంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లకు ఓటు వేసి గెలిపించాలని... పట్టణ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న జిల్లా జనగామ, జిల్లా రద్దు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ప్రత్యర్థి పార్టీలు అబద్ధపు ప్రచారాలు చేస్తూ... ప్రజలను మోసం చేస్తున్నాయని, అమలు కాని హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. జనగామ పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ప్రజలకు హామీ ఇస్తున్నారు. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తన సొంత నీలిమ హాస్పిటల్‌లో గత రెండు సంవత్సరాలుగా ఉచిత వైద్యం అందిస్తున్నానని తెలిపారు.సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్నామని తెలిపారు. నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర వైద్యం కోసం , ఎల్ఓసిలు మంజూరు చేస్తున్నామని చెప్పారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. పట్టణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు.ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజారిటీ తొ గెలిపించాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

**జనగామ మునిసిపల్ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం పాటించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి: భువనగిరి పార్లమెంటు ఇంచార్జి క్యామ మల్లేశం**

తెలంగాణలో జరుగుతున్నటువంటి మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడ పాటించని సామాజిక న్యాయం అభ్యర్థుల ఎంపిక విషయంలో జనగామ మున్సిపల్ ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాటించారని క్యామ మల్లేశం అన్నారు. జనగామలో ఉన్న 30 వార్డులలో కేవలం మూడు వార్డు లకు మాత్రమే జనరల్ కేటగిరి చెందిన వ్యక్తులకు ఇవ్వడం జరిగిందని. మిగతా 90% సీట్లను బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన చరిత్ర డాక్టర్ పల్లారాజేశ్వర్ రెడ్డి దని ఈ సందర్భంగా క్యామ మల్లేశం కొనియాడారు. మీ నియోజకవర్గానికి దొరికిన మంచి ఎమ్మెల్యే మీకు విద్య, వైద్యంలో అందరికీ సహకరిస్తున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులందర్నీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు ను నిర్భయంగా వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ చల్లా శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య, చిలివేరు లింగం, గంగం సతీష్ రెడ్డి, సేవెల్లి సంపత్, మాజీ కౌన్సిలర్ స్వరూప, బైరగోని యాదగిరి, బిజ్జాల నవీన్ గుప్తా, చెంచారపు పల్లవి, కావ్య, శ్రీలత, పూసరాజు, వేముల విద్యాసాగర్, సర్పంచ్ లు పాకాల నాగలక్ష్మి, శ్రీధర్ గౌడ్, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు బాల్ రెడ్డి, కోనేటి స్వామి, పంజాల శ్రీధర్ గౌడ్, నాయకులు కొప్పరపు శ్రీనివాసరెడ్డి, శివరాత్రి రాజనర్స్, కమాండర్ కరుణాకర్ రెడ్డి, వంగ శ్రీకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నల్ల సత్తిరెడ్డి, పోచయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఊట్ల గ్రామ యువత

**పటాన్ చెరు, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం):**

గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికలవేళ ఊట్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పట్లోళ ప్రతాప్ రెడ్డి తన అనుచరులు బి,బాలేష్,కే,నాగరాజు , శ్రీశైలం,మరి కొంత మంది యువకులతో కలిసి జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి, తన్నీరు హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు .ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటేష్ గౌడ్, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని యువకుని దారుణ హత్య

**పటాన్ చెరు ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం):**




గుర్తు తెలియని యువకుని దారుణ హత్య బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి గ్రామ శివారు సర్వే నంబర్ 181 లో గల జి ఎం ఆర్ కాలనీలలో ఈ దారుణం చోటుచేసుకుంది. ఈ ఘటన పై బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వయస్సు సుమారు 25-30 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి మృతదేహం గుర్తించినట్లు తెలిపారు. సదరు వ్యక్తి ని గుర్తు తెలియని ఎవరో ఒక వ్యక్తి బండరాయి తో మొఖం పై కొట్టి చంపి ఉండవచ్చుని అనుమానం వ్యక్తం చేశారు.ఇట్టి మృతి చెందిన వ్యక్తి మార్మంగం సున్తీ చేయబడి, కుడి చేతికి ఇత్తడి కడియం ఉన్నది, ఎడమ చెవికి చిన్న పోగు ఉన్నదని, చనిపోయిన వ్యక్తి గురించి ఏమైనా సమాచారం తెలిపినచో 8712656729, 8712661841 నెంబర్ లకు ఫోన్ చేసి, లేదా బొల్లారం పోలీస్ స్టేషన్లో సమాచారం తెలపాలని ఆయన కోరారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు.

## జనగామలో పులి సంచారం కేవలం వదంతులే

### సీఐ సత్యనారాయణ రెడ్డి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04(ప్రభాత ఉదయం):**

జనగామ పట్టణంలోని క్రిస్టన్ గ్రౌండ్ పరిసరాల్లో, ఇతర ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తోందంటూ సోషల్ మీడియాలో (వాట్సాప్, ఫేస్బుక్) వైరల్ అవుతున్న వార్తలను నమ్మవద్దని జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి ప్రజలకు బుధవారం ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.

**అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు**



పులికి సంబంధించినవిగా ప్రచారంలో ఉన్న పాత వీడియోలు, ఫోటోలను సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురిచేయడం చట్టరీత్యా నేరం. అటువంటి తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసే వారిపై లేదా ఫార్వర్డ్ చేసే వ్యక్తులపై కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

**ప్రజలకు సూచనలు**

అప్రమత్తంగా ఉండండి కానీ భయపడకండి: ఏవైనా వన్యప్రాణుల కదలికల గురించి అనుమానం ఉంటే సొంతంగా ప్రచారాలు చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

**నిజానిజాలు తెలుసుకోండి**

అధికారికంగా అటవీ శాఖ లేదా పోలీస్ శాఖ నుంచి ప్రకటన వచ్చే వరకు సోషల్ మీడియాలో వచ్చే పోస్ట్‌లను నమ్మకండి.

**పోలీసుల సహకారం**

ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా సందేహం ఉంటే వెంటనే స్థానిక జనగామ పోలీసులను కానీ డయల్ 100 లో సంప్రదించాలని కోరారు.

“శాంతి, భద్రతలకు విఘాతం కలిగించేలా అసత్య వార్తలు వ్యాప్తి చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలి.

# మేడ్చల్‌లోని అన్ని మునిసిపాలిటీలపై కాంగ్రెస్ జెండాఎగురవేస్తాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ విజయానికి పునాది. వజ్రేష్ యాదవ్

### కాంగ్రెస్‌తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మూడు చింతలపల్లి ) ఫిబ్రవరి 04 ( ప్రభాత ఉదయం):-**



ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకు నాంది పలుకుతాయని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు చింతలపల్లి, అలియాబాద్, ఎల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ తోట కూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు నాంది పలుకుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ని మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని చెప్పారు. సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి పునాదిగా నిలుస్తాయని ఆయన తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వంగా రెండు సంవత్సరాల వ్యవధిలో అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఎన్నికల హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ముఖ్యమంత్రి సహాయ నిధి, గృహజ్యోతి పథకం, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని చెప్పారు. అలాగే మున్సిపాలిటీల్లో కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రజల సంక్షేమం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధిస్తారని ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాలను మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వీరారెడ్డి చౌరస్తా వద్ద, అలాగే అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అలియాబాద్ చౌరస్తా వద్ద ప్రారంభించామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నర్సింహా యాదవ్, జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, అమర్ సింగ్,.మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుంకి రమేష్, మేడ్చల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## శివ శంకర్ కాలనీలో రూ.40 లక్షలతో కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అభివృద్ధికి శ్రీకారం

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివ శంకర్ కాలనీలో ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూ.40 లక్షల జీహెచ్ఎంసీ నిధులతో కమ్యూనిటీ భవనం నిర్మాణ పనులకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, జీహెచ్ఎంసీ ఏఈ వరుణ్ దేవ్ తో పాటు స్థానిక ప్రజల సమక్షంలో ప్రారంభించారు. ఈ కమ్యూనిటీ భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం శివ శంకర్ కాలనీ ప్రజలకు సామాజిక సమావేశాల నిర్వహణకు, మహిళా సంఘాల కార్యక్రమాలకు యువత, మహిళల, వృద్ధుల అవసరాలకు అనువైన వేదికగా ప్రజా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ "ఫతేనగర్ డివిజన్‌లో ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యం అని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అభివృద్ధి పనులను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నాం" అని స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే కు, కార్పొరేటర్ కు స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు."ఫతేనగర్ డివిజన్ అభివృద్ధే మా ధ్యేయం ఉ ప్రజలే మా ప్రాధాన్యం" అనే నినాదంతో చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నాయి. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు విజయ్ రజక, బాలకృష్ణ, బసవరాజు, శ్రీను, రఫీ, సాయి నాథ్ గౌడ్, బాలరాజు, కృష్ణ కుమారి, ఉమావతి తదితరులు పాల్గొన్నారు.



## శక్తి ఎన్‌క్లేవ్‌లో సమస్యల కొలువు

### సౌకర్యాలు కల్పించాలని కాలనీ వాసుల వేడుకోలు

**పటాన్ చెరు, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం):**

దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని శక్తి ఎన్ క్లేవ్ కాలనీ వాసులు వేడుకుంటున్నారు. బొల్లారం డివిజన్ పరిధిలోని శక్తి ఎన్ క్లేవ్ లో సరైన రోడ్డు సదుపాయం లేకుండా పోయింది.దీంతోపాటు వీధి దీపాలు లేక రాత్రి సమయంలో కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనికి తోడు కాలనీ ప్రక్కన కుడి కుంట చెరువు ఉండడంతో విపరీతమైన దుర్గంధం వెదజల్లుతుందని,పాములు, ఇతర విషపూరిత ప్రాణుల నుండి రక్షణ లేకుండా పోయిందని వాపోతున్నారు. అంతేకాకుండా రోడ్డు పక్కన పిచ్చిమొక్కలు తొలగించకపోవడంతో దోమల బెడద ఎక్కువగా ఉందని, రాహదారి వెంట వెళ్ళేవారు చెత్తను విసిరి వేయడంతో ఇక్కడి వాతావరణం అపరిశుభ్రంగా ఉంటుందని కాలనీ వాసులు వాపోతున్నారు. ప్రధాన రహదారి నుండి తమ కాలనీలోకి రోడ్డు సదుపాయం ఉన్నట్లు తమకిచ్చిన లేఔట్లో ఉన్నప్పటికీ తమకు రోడ్డు సదుపాయం లేకుండా పోయిందని చెబుతున్నారు. కాలనీకి ఆనుకుని ఉన్న ఆక్రమణలను తొలగించి తమ కాలనీలో ఉన్న పార్కు స్థలంలో కాలనీవాసుల అవసరాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని,ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని సమస్యలపై సాధ్యమైనంత త్వరగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగలం

### రూ.15 లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ కూకట్ పల్లి జోనల్ సూపరిండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డి

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

ఏసిబి అధికారుల చేతికి కూకట్ పల్లి లో అవినీతి తిమింగలం చిక్కింది. నేడు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సూపరిండెంట్ ఇంజినీర్ పి.చిన్నా రెడ్డి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకి చిక్కాడు. ఏసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... కూకట్ పల్లి జోనల్ కమిషనర్ పరిధిలోని అల్వాల్, కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిళ్లలోని చెరువులలో గుర్రపుడెక్క, పూడికతీత పనులు చేపట్టిన ఓ కాంట్రాక్టర్ తనకు రావలసిన బిల్లుల కోసం సూపరిండెంట్ ఇంజినీర్ పి.చిన్నా రెడ్డిని సంప్రదించి తనకు రావలసిన కోటి 40 లక్షల రూపాయల బిల్లులను విడుదల చేయమని విజ్ఞప్తి చేశాడు. ఆ మొత్తాన్ని విడుదల చేసేందుకు తనకు 40 లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని చిన్నా రెడ్డి డిమాండ్ చేయగా తాను అంత ఇచ్చుకోలేనని కాంట్రాక్టర్ తెలపటంతో 30 లక్షలకు తగ్గేది లేదని చిన్నా రెడ్డి తెలుపగా, తాను 30 లక్షలు సైతం ఒకే సారి ఇచ్చుకోలేనని విడతల వారిగా ఇచ్చేందుకు కాంట్రాక్టర్ సుముఖత వ్యక్తం చేశాడు. ఆ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకి ఫిర్యాదు చేయటంతో నేడు మొదటి విడతగా 15 లక్షల రూపాయలు, చిన్నా రెడ్డి వద్ద కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న ప్రవీణ్ చేతికి అందజేస్తుండగా, ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రంగారెడ్డి రేంజ్ ఏసిబి డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు.



## బాలానగర్‌లో 520 గ్రాముల గంజాయి పట్టివేత

### నిందితులను ద్విచక్ర వాహనాన్ని ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించిన ఎన్ఫోర్స్మెంట్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**

బాలానగర్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్న ఇద్దరిని రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ బీ–టీమ్ సీఐ సుబాష్ చందర్ నేతృత్వంలో ఎస్సై అఖిల్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. బాలానగర్ ఎక్సైజ్ సీఐ రమణయ్య తెలిపిన వివరాల ప్రకారం నిందితుల వద్ద నుంచి 520 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసు కున్నట్లు తెలిపారు. ఈ కేసులో మహ్మమద్ ఇర్ఫాన్, మేకల అనిల్ కుమార్‌ను అరెస్టు చేశారు. నిందితులను, గంజాయిని బైక్‌ను బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో తదుపరి విచారణ నిమిత్తం అప్పగించినట్లు తెలిపారు.

## శిల్పా లేఅవుట్‌లో వీధి దీపాల సమస్యలకు పరిష్కారం... గాదె శివ

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని శిల్పా లేఅవుట్, శ్రీలాపా పార్క్ ప్రైడ్, ఎస్ఎంఆర్, విశ్వాంబర కమ్యూనిటీలలో బుధవారం వీధి దీపాల ఏర్పాటు పనులు విజయవంతంగా చేపట్టారు. అదేవిధంగా, కొన్ని ప్రాంతాల్లో పాడైన స్ట్రీట్ లైట్లకు మరమ్మతులు కూడా పూర్తి చేశారు. వాహనం, ఎలక్ట్రికల్ సిబ్బంది అందుబాటువీధి దీపాల పనులకు సంబంధించిన వాహనం, ఎలక్ట్రికల్ రిపేర్ సిబ్బంది నేడు కాకుండా మరొక రోజు నుంచి అందుబాటులోకి వస్తారని తెలియజేస్తున్నాము.

**కమ్యూనిటీ పెద్దల సహకారంతో పనులు**

ఈ కార్యక్రమాలు అన్నీ సంబంధిత గేటెడ్ కమ్యూనిటీ పెద్దలతో సమన్వయం చేసుకుంటూ నిర్వహించడం జరిగింది. ఇదే విధంగా, ఇటీవలే కెపిహెచ్‌బీ సిక్స్త్ ఫేజ్ కాలనీలో కూడా వీధి దీపాలను వెలిగించారు.

**ప్రజల మధ్యే ఉండి నిరంతర సేవలు**

గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో వీధి దీపాల సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజల మధ్యే ఉండి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నాము. ప్రజలకు మౌలిక సదుపాయాలు అందేలా మా ప్రయత్నాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమానికి సహకరించిన కాలనీ పెద్దలకు, స్థానిక ప్రజలకు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు, శివ యువగళం టీమ్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ సేవా కార్యక్రమాలకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఇంచార్జ్ బండి రమేష్ కు, కోఆర్డినేటర్ లక్ష్మణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కొత్తకోట మున్సిపాలిటీలో జోరుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

### ఎమ్మెల్యే జియంఆర్ ప్రచారానికి అపూర్వ స్పందన


**కొత్తకోట, ఫిబ్రవరి 4(ప్రభాత ఉదయం)**



కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సాయంత్రం 8,9,10,11 వార్డ్ లలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో కొత్తకోట ప్రజలు కాంగ్రెస్ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్నారని, మున్సిపాలిటీ లోని 15 కు 15 వార్డులలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాత ఉదయం)**



జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ లో నివాసం ఉండే పి. శ్రీనివాస్ (40) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం స్నేహితుడు ఉద్యోగానికి వెళుతున్నాను అని చెప్పి వెళ్ళడంతో తాను కూడా ఉద్యోగానికి వెళుతున్నాను అని చెప్పాడు. సాయంత్రం స్నేహితుడు ఇంటికి వచ్చి చూడగా సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకుని కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మూసీలోకి మురుగు చేరకుండ కట్టడి

**మూసీ ప్రక్షాళన.. పునరుజ్జీవనం కోసం ఎస్టీపీ ప్రాజెక్టు**

**ఎస్టీపీల సివిల్ పనుల్లో వేగం పెంచాలి**

**కొత్త ఎస్టీపీల పనులు సందర్శించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి**

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 4(ప్రభాత ఉదయం)**





హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కాలుష్య రహితంగా మార్చేందుకు మూసీ ప్రక్షాళన.. పునరుజ్జీవనం కోసం నిర్మాణ తలపెట్టిన మురుగు నీటి శుద్ధి కేంద్రాల ప్రారంభ పనులల్లో వేగం పెంచాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నూతనంగా అమృత్- 2.0 పథకంలో భాగంగా నిర్మించే 39 ఎస్టీపీల ప్రాజెక్టు లో భాగంగా నిర్మిస్తున్న నార్సింగిలో నిర్మిస్తున్న 34.5 ఎమ్మెల్డీల సామర్థ్యం కలిగిన ఎస్టీపీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ప్యాకేజ్-1లో భాగంగా నార్సింగిలో నిర్మిస్తున్న ఎస్టీపీ పనుల పురోగతిని ఆయన అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. మూసీ పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎండీ.. ఎస్టీపీ నిర్మాణం జరుగుతున్న సమయంలో పక్కనే ఉన్న మూసీకి ఎలాంటి నష్టం లేకుండా చూడాలని సూచించారు. సమీప కాలనీల నుంచి మూసీలోకి మురుగు చేరే పాయింట్లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ మురుగు మూసీలో చేరకుండా, నది ఇరువైపు ఉన్న పైపు లైన్లను అనుసంధానం చేసి కొత్తగా నిర్మిస్తున్న ఎస్టీపీలోకి మళ్లించాలని ఆదేశించారు. అలాగే ఎస్టీపీ క్యాచ్ మెంట్ ప్రాంతాలైన కోకాపేట, నార్సింగిలతో పాటు ఎగువన, సమీప ప్రాంతాల్లో ఉత్పన్నం అయ్యే మురుగును కొత్తగా నిర్మిస్తున్న ఎస్టీపీలోకి మళ్లించడానికి ఆయా ప్రాంతాల్లో సీవరేజ్ ట్రంక్ మెయిన్స్, సబ్ మెయిన్స్ నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ మళ్లింపు పనుల కోసం జీహెచ్ఎంసీ, నీటిపారుదల శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే ఎస్టీపీ పనులు నిరంతం పాటు జరిగేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఇందుకు తగ్గట్లుగా కార్మికులు, యంత్రాలు, నిర్మాణ సామాగ్రిని సమకూర్చుకోవాలని ఆయన సూచించారు. నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో తగు రక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిర్ణీత సమయంలో పనులు 100 శాతం పూర్తి చేసి ఈ ఏడాది చివరి కల్లా ఎస్టీపీల నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో వేగంగా పనులు జరపాలని సూచించారు. ఎస్టీపీల నిర్మాణంలో రక్షణ చర్యలు కచ్చితంగా పాటించేలా చూడాలని ఆదేశించారు. కార్మికులు తప్పనిసరిగా రక్షణ పరికరాలు ఉపయోగించాలన్నారు. నిర్మాణాలు జరుగుతున్న ప్రాంగణాల చుట్టూ బారికేడ్లు ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ టీవీ శ్రీధర్, సీజీఎంలు పద్మజ, వాస సత్యనారాయణ, జీఎం, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సైట్ ఇంజనీర్లు పాల్గొన్నారు. ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొషన్ ప్రాంతాల్లో ప్రభుత్వం అమృత్- 2.0 పథకంలో భాగంగా రూ.3,849.10 కోట్ల వ్యయంతో మురుగు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి పనులు ప్రారంభించింది.

**ఎస్టీపీ ప్రాజెక్టు స్వరూపం:**

మొత్తం ఎస్టీపీల సంఖ్య: 39
మొత్తం సామర్థ్యం: 972 ఎమ్మెల్డీలు
వ్యయం రూ.3,849.10 కోట్లు

**ఎస్టీపీల నిర్మాణ ప్రాంతం.. సామర్థ్యాలు:**

మొత్తం 39 ఎస్టీపీలు అమీన్‌పూర్, తెల్లాపూర్, ఇక్రిసాట్, ఉప్పేబావి, బాచుగూడ, తిమక్క చెరువు, గాంధీ గూడెం, పీర్జాదిగూడ, నాగారం, నర్సింగి (ఓఆర్ఆర్), సాంగం (బాపూఘాట్), హైదర్‌షాహ్‌కోట, ఫతే నగర్, చిత్రాపురి కాలనీ, హైదరాబాదు పబ్లిక్ స్కూల్, మీర్‌పేట్, మసాబ్ చెరువు, కాప్రా, రవిర్యాల్, బొంగులూరు వంటి ప్రాంతాలలో నిర్మాణం.

**ప్యాకేజీ–I**

మొత్తం ఎస్టీపీల సంఖ్య: 16
మొత్తం సామర్థ్యం: 493.50 ఎమ్మెల్డిలు
వ్యయం రూ.1878.55 కోట్లు

**ప్యాకేజీ–II**

మొత్తం ఎస్టీపీల సంఖ్య: 22
మొత్తం సామర్థ్యం: 471.50ఎమ్మెల్డిలు
వ్యయం రూ.1906.44 కోట్లు

**మరో ఎస్టీపీ పిపీపీ మోడ్ (పటేల్ చెరువు):**

వ్యయం రూ.64.11 కోట్లు
మొత్తం ఎస్టీపీల సంఖ్య: 1

# కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం !

**పదో వార్డులో ఎన్నికల ప్రచారం : మహదేవుని శ్రీనివాస్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04(ప్రభాత ఉదయం):**

కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా చేర్యాల మున్సిపాలిటీలోని పదవ వార్డ్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుమ్మలపల్లి లీల సంజీవులు కి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. అనంతరం మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులు అందరికీ కొత్త రేషన్ కార్డులు,




యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం వంటి సంక్షేమ పథకాలను అమలు

మురుగు కాలువలు, రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యను గుర్తించి జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో పూర్తిగా పరిష్కరిస్తామని ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లీల సంజీవులు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. గెలిచిన వెంటనే వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, బత్తిని నర్సింలు గౌడ్, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య యాదవ్, ఏర్పుల రాజు, ఉప్పల వంశీ కృష్ణ, ఈగ కనకరాజు, గుండా మహేష్, ముత్యం కరుణాకర్, రుద్రారం సిద్ధులు, ఏలు సత్యనారాయణ, నర్సింలు, శ్రవణ్, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గద్వాలలో 'రాజకీయ వ్యభిచారం' నడుస్తోంది

**సొంత పార్టీ నేతలపై సరిత సంచలన వ్యాఖ్యలు!.. కాంగ్రెస్ పార్టీ లైన్‌కే నా కట్టుబాటు.. పార్టీ వీడే ప్రసక్తే లేదు.**

**రాహుల్ గాంధీని, సంపత్ కుమార్‌ను అవమానించిన శక్తులపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా.**

**ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో ఆయనకే తెలియదు: మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య ఫైర్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4(ప్రభాత ఉదయం)**

గద్వాలలో రాజకీయ వ్యభిచారం నడుస్తోందని, మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారిని కాదని ఇతర పార్టీలో నుంచి వచ్చిన వారికి డీసీసీ అధ్యక్షుడు ప్రాధాన్యత ఇస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఆరోపించారు. బుధవారం గద్వాలలోని మాజీ జెడ్పీ సరిత తిరుపతయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ... గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి కష్టపడిన వారికి కాదని కొత్త వారికి బీఫాంలు ఇవ్వడం పై ఆమె నిప్పులు చెలరేగారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పక్షాన ఉండే పార్టీ అని, ఒక నిబద్ధత ఉన్న పార్టీ, ఒక సిస్టమ్ మీద నడిచే పార్టీ అని, అధిష్టానాన్ని కాదని డీసీసీ రాజీవ్ రెడ్డి ఏదో డెమోక్రటిక్ వరల్డ్ లో ఉన్నట్టు వ్యవహరిస్తు మోనోపొలిజం చేస్తే ఇది కరెక్ట్ కాదు అని ఆమె అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై తమకు నమ్మకం ఉందని స్పష్టం చేశారు. అలాగే, తనను పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ మల్లు రవి కి రుణపడి ఉంటానన్నారు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇవ్వాల తీవ్ర అన్యాయం జరిగిందని ఆమె అన్నారు. గద్వాలలో అర్హులున్న వారికి టికెట్లు ఇవ్వలేదన్నారు. ఇప్పటికే టికెట్ లు రాని వారు ఇతర పార్టీలోకి వెళ్లారని, మరికొందరికి టికెట్లు ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారని పేర్కొన్నారు. స్వతంత్ర అభ్యర్థుల కోసం తాను పోరాడుతానని, కచ్చితంగా నేను కాంగ్రెస్ పార్టీలో



ఉంటున్నా, కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నా అని ఆమె స్పష్టం చేశారు. నేను పార్టీలో కొనసాగుతూ, పార్టీ కోసం కష్టపడ్డ వాళ్ళ కోసం నేను నిలబడతా దీనిలో ఎలాంటి అపోహలు లేవన్నారు. రాష్ట్రమంతా ఒక తీరుగా ఉంటే, గద్వాలలో మాత్రం విచిత్రమైన రాజకీయా పరిస్థితులు నెలకొన్నాయని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు రాష్ట్ర నేతలు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌లను సైతం ఈ ప్రాంత నేతలు అవమానించారని ఆమె ఆరోపించారు. బహుజన బిడ్డను అనగదొక్కడానికి కుట్రలు పన్నుతున్న కుయుక్త శక్తులపై త్వరలోనే రాష్ట్ర అధిష్టానానికి ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తీరుపై సరిత ఘాటు విమర్శలు చేశారు. "ఒక్కోసారి ఒక్కో మాట మార్చే ఎమ్మెల్యే ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొందని" ఎద్దేవా చేశారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఎవరు కాపాడారో రాష్ట్ర నాయకత్వానికి తెలుసని, త్వరలోనే అసలు నిజాలు బయటకు వస్తాయని ఆమె పేర్కొన్నారు. తాను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ లైన్‌కు కట్టుబడి పని చేస్తున్నానని, పార్టీపై తనకు పూర్తి నమ్మకం ఉందని సరిత స్పష్టం చేశారు. "నేను కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు. నాపై నమ్మకం ఉంచిన అభ్యర్థులను ఖచ్చితంగా గెలిపించుకుంటాను" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నాపై కుట్రలు చేసే వారికి కాలమే సమాధానం చెబుతుందని ఆమె హెచ్చరించారు



# భవిష్యత్ అవసరాల దృష్ట్యా నీటి సరఫరాకు భూసేకరణ చేపట్టాలి: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

**పురోగతిలో ఉన్న ప్రాజెక్టులను సందర్శన**

**గోదావరి 2,3, ఎస్టీపీ, నియోపోలీస్ ప్రాజెక్టు పనుల పరిశీలన**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4(ప్రభాత ఉదయం)**

జలమండలి ఆధ్వర్యంలో పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు గోదావరి 2&3, అమృత్ 2.0 ఎస్టీపీ ప్రాజెక్టు, నియో పోలీస్... నీటి సరఫరా ప్రాజెక్టులను బుధవారం జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సందర్శించారు. అందులో బాగంగా మొదటగా ఖానాపూర్ లో గోదావరి 2&3 ప్రాజెక్టుల భాగంగా నిర్మిస్తున్న డబ్ల్యూటీపీ (వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్) నిర్మాణ పనులను పరిశీలించారు. నియోపోలీస్ సమగ్ర మంచినీటి సరఫరా కోసం చేపట్టిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పంపింగ్ స్టేషన్, డబ్ల్యూటీపీ సంబంధించిన భూ కేటాయింపు పై.. హెచ్ఎండీఏ ఉన్నత అధికారులతో కలిసి చర్చించారు. భవిష్యత్తు అవసరాలను దృష్ట్యా నీటి సరఫరా సేవలకై భూ కేటాయింపులో సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అలాగే, హెచ్ఎండీఏ నియో పోలీస్ ప్రాంతంలో అభివృద్ధి చేసిన మంచినీరు పైపులైన్ల, సీవరేజ్ లైన్ల నిర్మాణ వివరాలను లెవల్స్ తో సహా జలమండలికి సమర్పించాలని కోరారు. జలమండలి ఈ ప్రాంతంలో తాగునీరు సరఫరా చేయడానికి రెండు 2.5 మిలియన్ లీటర్ల రిజర్వాయర్లను నిర్మిస్తోంది. ఈ రిజర్వాయర్ల వల్ల ఏయే ప్రాంతాలకు గ్రావిటీ ద్వారా మంచినీరు సరఫరా చేయగలమో అధికారులను అడిగి తెలుసుకున్నారు. నియోపోలీస్ లో భూమిరేటు అత్యధికంగా పలుకుతున్న నేపథ్యంలో రెండు రిజర్వాయర్లను రెండు ఫ్లోర్ల లాగా నిర్మిస్తే మిగిలిన ఖాళీ స్థలం భవిష్యత్తు అవసరాలకు ఉపయోగ పడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ విధంగా రిజర్వాయర్ల నిర్మాణానికి టెక్నికల్ గా సాధ్యసాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జంట జలాశయాలలోకి మురుగు చేరకుండా జలమండలి నాలుగు ఎస్టీపీల నిర్మాణం చేపట్టింది. అందులో భాగంగా జన్వాడలో బుల్కాపూర్ నాలా వద్ద నిర్మిస్తున్న 4 ఎమ్మెల్డీల సామర్థ్యం కలిగిన ఎస్టీపీ పనులను పరిశీలించారు. మొదటగా పీటీయూ(ప్రైమరీ ట్రీట్మెంట్ ప్లాంట్) నిర్మాణ పురోగతిని తెలుసుకున్నారు. ఈ ఎస్టీపీకి క్యాచ్ మెంట్ ప్రాంతాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల నుంచి వెలువడే మురుగును ఈ ఎస్టీపీకి తరలించడానికి ట్రంక్ మెయిన్ల నిర్మాణానికి ప్రణాళికను రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. దానికోసం హెచ్ఎండీఏ, ఇరిగేషన్, హైడ్రా అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ జాయింట్ కమీషనర్ (సబ్-అర్బన్) ఉపేందర్ రెడ్డి, జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ టీవీ శ్రీధర్, జీఎంలు, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సైట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



# నేను నాయకున్ని కాదు మీ సేవకునిగా పనిచేస్తా

**5వ వార్డు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి మిద్దెపాక భాస్కర్**

**అధికార, ప్రతిపక్ష పార్టీ లకు దిటుగా ప్రచారం**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04(ప్రభాత ఉదయం):**

యువకుడిగా, ప్రజా సమస్యలపై పోరాటం చేసే వ్యక్తి గా, నేను నాయకున్ని కాదు, మీ సేవకునిగా పనిచేస్తా నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని 5 వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ రెబర్ అభ్యర్థి మిద్దెపాక భాస్కర్ వార్డు ప్రజలను వేడుకున్నారు. బుధవారం 5వ వార్డు లోని బాణపురం, ఇందిరమ్మ, డబల్ బెడ్ రూమ్ కాలనీ లలోభారీ ర్యాలీ తీసి అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా విస్తృతంగా ప్రచారం చేశారు. తనకు కేటాయించిన ఆపిల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఎండీ అయూబ్, చింతలకుంట్ల శ్రీను, లింగాల అనిల్ కుమార్, కొమ్మగాళ్ల రమేష్, దూసరి సంపత్, మదిగొండ మహేష్, బొబ్బల రాజు, మేడిపల్లి కార్తీక్, దినేష్, విజయ్, వసంత్, నిర్మల, లక్ష్మి, యూత్ సభ్యులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608